ఈనాడు
THE HEART AND SOUL OF ANDHRA PRADESH

Sunday, 21st February, 2010



విద్యార్థుల చర్చావేదికలో ఫకీర్ సయ్యద్ ఇజాజుద్దీన్

## జైన్ వర్శిటీ సందర్శించిన సయ్యద్ ఇజాజుద్దిన్

బెంగళూరు, ఫిబ్రవరి 20 (న్యూస్‌టుడే): చరిత్రకారుడు, రచయిత ఫకీర్ సయ్యద్ ఇజాజుద్దీన్ జైన్ విశ్వ విద్యాలయాన్ని శనివారం సందర్శించారు. ఇండో-పాక్ శాంతి చర్చలు అనే అంశమై విద్యార్థులు ఏర్పాటు చేసిన చర్చావేదికలో ఆయన మాట్లాడారు. రెండు దేశాల అవసరాలను ఒకరికి ఒకరు గుర్తించి చర్చల్లో మార్పు తీసుకు రావలసిన అవసరం ఉందన్నారు. పొరుగున ఉన్న దేశాలతో భారత్ ఎప్పుడూ శాంతిని కోరుకుంటుందని తెలిపారు. రెండు దేశాల మధ్య వ్యాపార, వాణిజ్యాల పునరుద్ధరణ జరిగితే శాంతి నెలకొనే అవకాశం ఉంటుందని ఆయన అభిప్రాయ పడ్డారు.